వ్యాస మహర్షి రచించిన

శ్రీ నారద పురాణం

నిత్ర
2021
క్యాలెండర్
Download Nithra Calendar Click Here
http://bit.ly/ntecpdf

3+ Million Downloads

తెలుగు లో No.1 క్యాలెండర్

నిత్ర తెలుగు క్యాలెండర్

యాప్‌ను ఉపయోగించవలసినవారు
ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.
లేదా bit.ly/telugucalendar2020 ని
ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

- రోజు వీక్షణ / మాస వీక్షణ
- పంచాంగం
- శుభ ముహూర్తాలు
- దిన రాశి ఫలాలు
- పండుగలు మరియు సెలవు దినములు
- నోములు మరియు వ్రతాలు - 116
- ఉపవాస దినములు
- గౌరీ పంచాంగం / హోర చక్రము
- స్మార్ట్ టూల్స్ / రక్తదానం
- వాస్తు టిప్స్
- పద్యములు / శ్లోకాలు మరియు పురాణాలు
- పొడుపు కథలు / సామెతలు
- శిశు జనన పాద దోషములు
- నవరత్నములు
- నామకరణం
- బల్లిశాస్త్రము
- వివాహ మ్యాచింగ్
- అష్టమి / నవమి
- ముహూర్త విజ్ఞానము

అంతర్జాతీయ క్యాలెండర్లు

ప్రతివారం యూట్యూబ్‌లో శ్రీ కప్పగన్తు సుబ్బరామ సోమయాజులు గారి
వారఫలాలు మరియు పండుగ విశేషాలు

ప్రతిరోజూ ఆ రోజూ విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.

పురాణ పురుషుడు శ్రీమన్నారాయణుడు



విషయసూచిక

నారదపురాణంలో చెప్పిన
ప్రధాన విషయాలు 15
పురాణ మాహాత్మ్యం 18
నారదమహర్షి చేసిన విష్ణు స్తుతి 20
పురుషోత్తమ స్తుతి 21
మార్కండేయ చరిత్ర 24
మార్కండేయ మహర్షి చేసిన
శ్రీహరి స్తుతి 29
గంగా మాహాత్మ్యం 32
హరిహర అభేదం 34
దానం-ధర్మం 35
భగీరథ-యమధర్మరాజ సంవాదం 37
దేవాలయ నిర్మాణ ఫలం 40
తులసీ సేవాఫలం 41
శ్రీహరి స్నానఫలం 42
శివస్నాన ఫలం 43
శివ-కేశవ పూజాఫలం 43
అన్నదానం-జలదానం 44
వివిధరకాల దానాలు-ఫలితాలు 45
ప్రాయశ్చిత్తాలు 47
వివిధ రకాల నరకాలు 49
పాపాలు 50
పాపాలు-శిక్షలు 51
భగీరథుడు-గంగానదిని తేవటం 53
భగీరథుడు చేసిన శంకరస్తుతి 55
ద్వాదశ (12) ద్వాదశీవ్రతాలు 58
ద్వాదశ-ద్వాదశీవ్రత ఉద్యాపన 65
పంచరాత్రి వ్రతం 67
హరిభక్తి లక్షణం 69
ఉత్తంకోపాఖ్యానం 70
కలియుగంలో నామమహిమ 77
జ్యోతిష విజ్ఞానం 78
గ్రహయోగాలు 81
యోగాలు-ఫలితాలు 81
27 నక్షత్రాలు-స్వభావాలు 82
12 లగ్నాలు-స్వభావాలు 83
కాలమానాలు 85
అరవై సంవత్సరాలు 85
నక్షత్రాలు-వృక్షాలు 87
శుకమహర్షి-భాగవతాధ్యయనం 87
శ్రీ వాసుదేవ ద్వాదశాక్షర మంత్రం 91
శ్రీ వారాహా మంత్రం 91
జగన్నాథుడి త్రైలోక్య మంత్రం 92
శ్రీనృసింహ సహస్రాక్షరీ మంత్రం 93
శ్రీసుదర్శన మంత్రం 94
శ్రీరామ మంత్రాలు 94
శ్రీహనుమాన్ మంత్రాలు 95
కార్తవీర్యార్జున గాయత్రీ మంత్రం 97
కార్తవీర్యార్జున మహాకవచం 97
కార్తవీర్యార్జున అష్టోత్తర శతనామాలు 100
శ్రీ ఆంజనేయ కవచం 102
శ్రీకృష్ణ మంత్రాలు 104
నవరతాత్మక దేవీకవచం 105
శ్రీలలితా విశేష సహస్రనామ స్తోత్రం 107
మహేశ్వర మంత్రాలు 118
ఖడ్గరావణ మంత్రం 118
అఘోరాస్త్ర మంత్రం 118
కాశీ మాహత్మ్యం 120
హరిద్వార మాహత్మ్యం 124
బదరికాశ్రమ మాహాత్మ్యం 128
సేతు మాహాత్మ్యం 132
సావిత్రీ పంజర స్తోత్రం 134
సావిత్రీ అష్టోత్తర శతనామ స్తోత్రం 135
నారదపురాణ ఫలశ్రుతి 136

ఉపోద్ఘాతము

అం.ఆ

వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ ।
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥

వ్యాసం వశిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్ ।
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ॥

అష్టాదశ పురాణాలు

మన భారతవాఙ్మయంలో వేదాల తరువాత అంతటి ప్రాశస్త్యాన్ని పొందిన గ్రంథాలు పురాణాలు. వేదాల్లో చెప్పిన ధర్మాల్ని కథలరూపంలో, ఆఖ్యానాల రూపంలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా తెలియచెప్పేవే పురాణాలు. అందుకే పురాణాల్ని పంచమవేదంగా కీర్తించారు. అసలు పురాణం అంటే? పురా పినవం-పురాతనమైనప్పటికీ నూతనంగా వుండేది అని అర్థం. అలాగే 'పురా ఆనతి' అంటే ప్రాచీనకాలంలో జరిగింది అని, వాయుపురాణం పురాణశబ్దాన్ని నిర్వచిస్తే, 'పురాఏతత్ అభూత్' పూర్వం ఇలా జరిగింది అని బ్రహ్మాండ పురాణం పురాణశబ్దానికి అర్థాన్ని చెబుతుంది. వీటన్నిటినీ క్రోడీకరించి చూస్తే పురాణం అంటే పూర్వకాలంలో జరిగిన ఎన్నో విషయాల్ని వివరించి చెప్పేది అని తెలుస్తోంది.

పురాణాలు ఎన్ని-

పురాణాలు మహాపురాణాలు, ఉపపురాణాలని రెండు విధాలుగా వున్నాయి. మహాపురాణాలు 18, అలాగే ఉపపురాణాలు 18.

బ్రహ్మం పాద్మం వైష్ణవం చ వాయవీయం తథైవచ ।
భాగవతం నారదదీయం మార్కండేయంచ కీర్తితమ్ ॥

ఆగ్నేయంచ భవిష్యంచ బ్రహ్మవైవర్త లింగకే ।
వారాహంచ తథా స్కాందం వామనం కూర్మ సంజ్ఞకమ్ ।
మాత్స్యం చ గారుడం తద్వద్బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్ ॥

1.బ్రహ్మపురాణం 2.పద్మపురాణం 3.విష్ణుపురాణం 4.వాయు పురాణం 5.భాగవత పురాణం 6.నారదపురాణం 7.మార్కండేయ పురాణం

8.అగ్నిపురాణం 9.భవిష్యపురాణం 10.బ్రహ్మవైవర్త పురాణం 11.లింగపురాణం 12. వరాహ పురాణం 13.స్కాంద పురాణం 14.వామన పురాణం 15.కూర్మ పురాణం 16.మత్స్య పురాణం 17.గరుడ పురాణం 18.బ్రహ్మాండ పురాణం- ఈ పద్దెనిమిదీ మహాపురాణాలు. అలాగే 18 ఉపపురాణాలు కూడా వున్నాయి. ఈ మహాపురాణాల పేర్లని గుర్తుంచుకోవటానికి శ్లోకం కూడా వుంది.

'మ' ద్వయం 'భ' ద్వయం చైవ 'బ్ర'త్రయం 'వ' చతుష్టయం ।
అనాపలింగ కూస్కాని పురాణాని పృథక్ పృథక్ ॥

'మ' తో మొదలయ్యేవి రెండు 1.మత్స్య 2.మార్కండేయ

'భ' తో మొదలయ్యేవి రెండు 1.భాగవత 2.భవిష్య

'బ్ర' తో మొదలయ్యేవి మూడు 1.బ్రహ్మ 2.బ్రహ్మవైవర్త 3.బ్రహ్మాండ

'వ' తో మొదలయ్యేవి నాలుగు 1.వాయు 2.విష్ణు 3.వామన 4.వరాహ

అ-అగ్ని, నా-నారద, ప-పద్మ, లిం-లింగ, గ-గరుడ, కూ-కూర్మ, స్కా-స్కాంద ఇలా మొత్తం పద్దెనిమిది పురాణాలు.

పురాణాలు విష్ణుస్వరూపం

అష్టాదశ పురాణాలను సాక్షాత్తు విష్ణు స్వరూపంగా పోల్చారు. 18 పురాణాలని మహావిష్ణువు శరీరంలోని 18 అంగాలుగా భావిస్తారు మన ప్రాచీన ఋషులు.

1. బ్రహ్మపురాణం - శ్రీ మహావిష్ణువు శిరస్సు
2. పద్మపురాణం - శ్రీ మహావిష్ణువు హృదయం
3. విష్ణుపురాణం - శ్రీ మహావిష్ణువు కుడిభుజం
4. వాయుపురాణం - శ్రీ మహావిష్ణువు ఎడమభుజం
5. భాగవతపురాణం - శ్రీ మహావిష్ణువు ఊరువులు
6. నారదపురాణం - శ్రీ మహావిష్ణువు నాభి
7. మార్కండేయపురాణం - శ్రీ మహావిష్ణువు కుడిపాదం
8. అగ్నిపురాణం - శ్రీ మహావిష్ణువు ఎడమపాదం

9. భవిష్యపురాణం - శ్రీ మహావిష్ణువు కుడిమోకాలు
10. బ్రహ్మవైవర్తపురాణం - శ్రీ మహావిష్ణువు ఎడమమోకాలు
11. లింగపురాణం - శ్రీ మహావిష్ణువు కుడి చీలమండ
12. వరాహపురాణం - శ్రీ మహావిష్ణువు ఎడమ చీలమండ
13. స్కందపురాణం - శ్రీ మహావిష్ణువు కేశాలు
14. వామనపురాణం - శ్రీ మహావిష్ణువు చర్మం
15. కూర్మపురాణం - శ్రీ మహావిష్ణువు పృష్ఠభాగం
16. మత్స్యపురాణం - శ్రీ మహావిష్ణువు మెదడు
17. గరుడపురాణం - శ్రీ మహావిష్ణువు మాంససారం
18. బ్రహ్మాండపురాణం - శ్రీ మహావిష్ణువు ఎముకలు

పురాణ లక్షణం :-

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశోమన్వంత రాణి చ ।
వంశానుచరితం చేతి పురాణం పంచ లక్షణం ॥

పురాణానికి ఐదు లక్షణాలు ప్రధానంగా వుండాలని చెప్పారు. 1.సర్గ-అంటే ప్రపంచ సృష్టి, 2.ప్రతిసర్గ-ఈ ప్రపంచ ప్రళయం, 3.వంశం-రాజుల, ఋషుల, దేవతలకు సంబంధించిన వంశ విశేషాలు-అవతారాలు 4.వంశానుచరితం-రాజవంశాలలో, ఋషుల వంశాలలో పుట్టిన వారి జీవితచరిత్రలు, 5.మన్వంతరాలు-మనువులు, మనువు ద్వారా ఏర్పడ్డ సంతతి, ఆయా మన్వంతరాలలో జరిగిన విశేషాలు. ఈ విధంగా ప్రతిపురాణం పంచలక్షణాలతో కూడి వుంటుంది.

పురాణకర్త :-

విష్ణోరంశో మునిర్జాత సత్యవత్యాం పరాశరాత్ ।
పురాణ సంహితాం దద్యే తేషాం ధర్మ విధిత్సయా ॥

అనే ఈ ప్రమాణ శ్లోకం ప్రకారం సత్యవతీ పరాశర మహర్షి కుమారుడుగా శ్రీ మహావిష్ణు అంశంతో జన్మించిన వ్యాసుడే అష్టాదశ పురాణాల కర్త అని తెలుస్తోంది. ఈయననే కృష్ణద్వైపాయనుడు అని కూడా అంటారు. పురాణాలకు కర్త వ్యాసుడైతే వక్త సూతమహర్షి. ఈయన నైమిశారణ్యంలో శౌనకాది మహామునులకు ఈ పురాణాలన్నిటినీ ప్రబోధించాడు.

పురాణాల ప్రాచీనత :-

వేద వాఙ్మయం ఎంత విస్తృతంగా వుందో, పురాణ వాఙ్మయం కూడా అంత విస్తృతంగా వుంది. సాధారణంగా లోకంలో వేదాలు అత్యంత ప్రాచీనమైనవని చెబుతారు. అయితే ఈ శ్లోకం వేదాలకన్నా పురాణాలే ప్రాచీనమైనవని చెబుతుంది.

పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణాస్మృతమ్ ।
నిత్యం శబ్దమయం పుణ్యం శతకోటి ప్రవిస్తరమ్ ।
అనంతరంచ వక్త్రేభ్యః వేదాంతస్య వినిర్గతాః ॥

పూర్వం బ్రహ్మ నోటి నుంచి వందకోట్ల శ్లోకాలతో ముందు పురాణాలు బయలుదేరి ఆ తరువాత వేదాలు బయలుదేరాయట. ఇలా వందకోట్ల శ్లోకాలతో చతుర్ముఖ బ్రహ్మతో చెప్పబడ్డ పురాణం మొత్తం ఒక్కటిగానే వుండేది. అల్పబుద్ధులైన మానవుల కోసం ఆ బ్రహ్మదేవుడే వ్యాసుడి రూపంలో వచ్చి ఆ కోటిశ్లోకాల పురాణాన్ని నాలుగు లక్షల శ్లోకాలలోకి కుదించి దాన్ని పద్దెనిమిది పురాణాలుగా రచించాడని స్కందపురాణం చెబుతుంది.

పురాణమేక మేవాసీ దస్మిన్ కల్పాంతరే నృప ।
త్రివర్గ సాధనం పుణ్యం శతకోటి ప్రవిస్తరమ్ ॥
స్మృత్వా జగాదచ మునీన్ ప్రతి దేవశ్చతుర్ముఖః ।
చతుర్లక్ష ప్రమాణేన ద్వాపరే ద్వాపరే సదా ।
తదష్టాదశధా కృత్వా భూర్లోకేఽస్మిన్ ప్రభాష్యతే ॥ *(స్కంద పురాణం)*

పాఠకులకు నమస్కారం

భగవాన్ వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలు ఆర్షవిద్యా భాండాగారాలు. ఆ భాండాగారాలలో నిక్షిప్తమైన ప్రధాన విషయాల్ని 18 పుస్తకాలుగా క్రోడీకరించి మీ ముందుకు తెస్తున్నాం. సరళమైన భాషలో మేము ప్రచురించిన ఈ 18 పురాణాలని ఆదరించి, మమ్మల్ని ప్రోత్సహిస్తారని ఆశిస్తూ... మీ

- ప్రకాశకులు, వచనకర్త

అష్టాదశ పురాణాల మొదటి వక్త - శ్రోత

అష్టాదశ పురాణాలను మొదటగా చెప్పిన వక్తలు వారి నుంచి మొదటిసారి విన్న శ్రోతలు ఈ క్రింద చెప్పిన విధంగా వుంటారు. అదేవిధంగా ఒక్కొక్క పురాణానికి వక్తృ శ్రోతృపరంపర వేరువేరు విధాలుగా ఉండవచ్చు.

సం. పురాణం	ఏకల్ప వృత్తాంతం	వక్తృశ్రోతలు
1. బ్రహ్మ పురాణాన్ని	బ్రహ్మ కల్పంలో	బ్రహ్మ మరీచి మహామునికి బోధించాడు
2. పద్మ పురాణాన్ని	పద్మ కల్పంలో	స్వాయంభువమనువు బ్రహ్మకు బోధించాడు
3. విష్ణు పురాణాన్ని	వరాహ కల్పంలో	పరాశరుడు బ్రహ్మకు బోధించాడు
4. శివ(వాయు)పురాణాన్ని	శ్వేత కల్పంలో	శివుడు వాయువుకు బోధించాడు
5. భాగవత పురాణాన్ని	సారస్వత కల్పంలో	విష్ణువు బ్రహ్మకు బోధించాడు
6. నారద పురాణాన్ని	బృహత్ కల్పంలో	పూర్వ భాగాన్ని – సనకాదులు నారదునికి బోధించారు. ఉత్తరభాగాన్ని – వశిష్ఠుడు మాంధాతకు బోధించాడు
7. మార్కండేయ పురాణాన్ని	శ్వేత వారాహకల్పంలో	మార్కండేయుడు జైమినికి బోధించాడు
8. అగ్ని పురాణాన్ని	ఈశాన కల్పంలో	అగ్నిదేవుడు వశిష్ఠునికి బోధించాడు
9. భవిష్య పురాణాన్ని	అఘోర కల్పంలో	బ్రహ్మ మనువుకు బోధించాడు
10. బ్రహ్మవైవర్త పురాణాన్ని	రథంతర కల్పంలో	సావర్ణి నారదునికి బోధించాడు
11. లింగ పురాణాన్ని	కల్పాంత కల్పంలో	పరమశివుడు నారదునికి బోధించాడు
12. వరాహ పురాణాన్ని	మనుకల్పంలో	విష్ణువు పృథ్వికి బోధించాడు
13. స్కాంద పురాణాన్ని	తత్పురుషకల్పంలో	స్కందుడు భూమికి బోధించాడు
14. వామన పురాణాన్ని	కూర్మ కల్పంలో	బ్రహ్మ పులస్త్య మహామునికి బోధించాడు
15. కూర్మ పురాణాన్ని	లక్ష్మీ కల్పంలో	విష్ణువు పులస్త్య మహామునికి బోధించాడు
16. మత్స్య పురాణాన్ని	సప్త కల్పంలో	విష్ణువు మనువుకు బోధించాడు
17. గరుడ పురాణాన్ని	గరుడ కల్పంలో	విష్ణువు మనువుకు బోధించాడు
18. బ్రహ్మాండ పురాణాన్ని	భవిష్య కల్పంలో	బ్రహ్మ మనువుకు బోధించాడు

పురాణాలు ఎందుకు చదవాలి?

పురాణశ్రవణే శ్రద్ధా యస్య స్యాద్ద్బాతరస్వహమ్ ।
తస్య సాక్షాత్ప్రసన్నః స్యాత్ శివో విష్ణుశ్చ సానుగః ॥

యత్స్నాత్వా పుష్కరే తీర్థే యాగే సింథౌ చ సంగమే ।
తత్ఫలం ద్విగుణం తస్య శ్రద్ధయా వై శృణోతి యః ॥

యే పఠంతి పురాణాని శృణ్వన్తి చ సమాహితాః ।
ప్రత్యక్షరం లభంత్యేతే కపిలాదానజం ఫలమ్ ॥

అపుత్రో లభతే పుత్రం ధనార్థీ లభతే ధనమ్ ।
విద్యార్థీ లభతే విద్యాం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్ ॥

యే శృణ్వన్తి పురాణాని కోటిజన్మార్జితం ఖలు ।
పాపజాలంతు తే హిత్వా గచ్ఛన్తి హరిమందిరమ్ ॥

పురాణాలు వినడంలో ఎవరికైతే శ్రద్ధ ఉంటుందో మరియు నిత్యము ఎవరైతే శ్రవణం చేస్తారో, అటువంటి వారి విషయంలో శివ-కేశవులు మరియు వారి గణాలు సంపూర్ణానుగ్రహం ప్రదర్శిస్తారు. పుష్కర తీర్థాల్లో, ప్రయాగ మొదలైన నదీసంగమ క్షేత్రాల్లో స్నానాలాచరిస్తే ఏవిధమైన పుణ్యం పొందగలరో దాని రెట్టింపు పుణ్యం పురాణ శ్రోతలకు లభిస్తుంది. భక్తి శ్రద్ధలతో పురాణ పఠన-శ్రవణాలు చేసేవారు కపిలగోవును దానం చేస్తే కలిగే పుణ్యరాశిని పొందగలరు. పుత్రులు లేనివారు పుత్రులను, దరిద్రులు ధనాన్ని, విద్యార్థులు విద్యను, మోక్షగాములు మోక్షాన్ని పొందగలరు. పురాణ శ్రోతలు తమ కోటి జన్మల పాపాలను దూరం చేసికొని చివర్లో శ్రీమన్నారాయణమూర్తి సాయుజ్యం పొందగలరు.

పురాణ వైభవం

అష్టాదశ పురాణానాం నామధేయాని యః పఠేత్ ।
త్రి సంధ్యాం జపతే నిత్యం సోఽశ్వమేధ ఫలం లభేత్ ॥

ఈ అష్టాదశ మహాపురాణాల పేర్లను ఉదయ-మధ్యాహ్న-సాయంకాల సమయాల్లో ఎవరైతే పఠిస్తారో వారు అశ్వమేధ ఫలాన్ని పొందగలరని భావం.

శ్రీ నారద పురాణం



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే॥

నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్॥

అష్టాదశ పురాణాలలో ఆరవది నారదపురాణం. పురాణ పురుషుడైన శ్రీమహావిష్ణువుకి నాభిస్థానంగా ఈ పురాణం వర్ణించబడింది. ఈ పురాణం పూర్వభాగం, ఉత్తరభాగం అని రెండు భాగాలుగా విభజించబడింది. వీటిలో పూర్వభాగం తిరిగి నాలుగు పాదాలుగా 125 అధ్యాయాలుగా విభజించబడగా ఉత్తర భాగంలో 82 అధ్యాయాలున్నాయి. ఇలా మొత్తం ఈ పురాణం 207 అధ్యాయాలతో 25000 శ్లోకాలతో రచించబడింది.

అష్టాదశ పురాణాలలో శివపరమైనవిగా కొన్ని విష్ణు ప్రాధాన్యతతో మరికొన్ని కనిపిస్తాయి. అయితే ఈ నారద పురాణం మాత్రం శివకేశవులకి సమానమైన ప్రాధాన్యతనిస్తూ శివకేశవుల అభేదతత్త్వాన్ని ప్రబోధిస్తుంది.

ఈ పూరాణానికీ నారదీయపురాణమని, బృహన్నారదీయపురాణమని వ్యవహారంలో వుంది. అయితే కొందరు పరిశోధకులు బృహన్నారదీయ పురాణం అనేది ఉపపురాణం మాత్రమే అని నిర్ధారించారు. బ్రహ్మమానస పుత్రుడైన సనకమహర్షి నారదుడికి ఈ దివ్య పురాణాన్ని ప్రబోధించాడు.

నారదపురాణంలో చెప్పిన ప్రధాన విషయాలు

పూర్వభాగం 1-30 అధ్యాయాలు : వీటిలో పురాణమాహాత్మ్యం, నారదుడు చేసిన విష్ణుస్తుతి, భరత ఖండోత్పత్తి, ప్రాశస్త్యం, శ్రీహరి భక్తినిరూపణం, మృకండమహర్షి వృత్తాంతం, మార్కండేయుడు ప్రళయాన్ని దర్శించటం,

గంగామాహాత్మ్యం, ప్రయాగ క్షేత్ర ప్రాశస్త్యం, జేర్వముని వృత్తాంతం, భగీరథుడు గంగని తీసుకురావటం, గంగానది ఉత్పత్తి, అదితి తపస్సు, శ్రీహరి వామనావతారాన్ని ధరించటం, హరిపాదాన గంగ ఆవిర్భవించటం, బ్రాహ్మణ లక్షణం, దేవాలయ, వాపీ, కూప తటాకాల నిర్మాణం, వర్ణాశ్రమ ధర్మాలు, ప్రాయశ్చిత్త విశేషాలు, శ్రాద్ధ పంచకం, నరకవర్ణన, మార్గశీర్షమాసం నుంచి కార్తీకం వరకూ ఉద్యాపన పూర్వకంగా శుక్ల ద్వాదశీ వ్రతవిధానం, శ్రీలక్ష్మీ నారాయణ వ్రతం, విభాండకముని జన్మవృత్తాంతం, హరిపంచరాత్రవ్రతం, మాసోపవాస వ్రతం, భద్రశీలద్విజోపాఖ్యానం, నాలుగు వర్ణాల స్త్రీల సదాచారవర్ణనం, వేదాధ్యయనాది ధర్మ నిరూపణం, శ్రాద్ధకృత్య వివరణం, ప్రాయశ్చిత్త పూర్వకంగా తిథ్యాది నిర్ణయం, పంచమహాపాతక ఉపపాతకాలకు ప్రాయశ్చిత్త కథనం వంటి విషయాలు వివరంగా చెప్పబడ్డాయి.

31-60 అధ్యాయాలు : పాప పుణ్యాలు చేసిన వారికి కలిగే దుఃఖ-సుఖ మార్గాలు, సంసారయాతన తొలగించే శ్రీహరి ఆరాధనాకథనం, అష్టాంగయోగనిరూపణం, హరిభక్తి లక్షణం, భగవద్భక్తి మాహాత్మ్యం, వేదమాలివృత్తాంతం, విష్ణు మహాత్మ్యం ఉత్తంకముని భగవత్‌స్తుతి, విష్ణుపదప్రాప్తి, హరిమందిరంలో దీపదానం చేసిన జయధ్వజుడి ఇతిహాసం, నాలుగుయుగాల స్థితి, కలియుగంలో భగవన్నామ మాహాత్మ్యం, భరద్వాజ భృగు సంవాదం, ధ్యానయోగం, మోక్షనిరూపణం, భవబంధనివృత్తికి ఆధ్యాత్మిక కథనం, రాజర్షి భరతుడి జన్మలు, మోక్ష ధర్మావిష్కరణం, శుకముని చరిత్ర, నక్షత్రవేద సంహితాకల్పం, వ్యాకరణ నిరూపణం, జ్యోతిషంలో గణిత విభాగవిచారణం, జ్యోతిషంలో జాతక భాగనిరూపణం, వివిధ రకాల మహోత్పాతాలు, సంక్షేపంగా ఛందోవర్ణనం, జనక-శుకసంవాదం, విద్యాప్రభావం వంటి విషయాలు వర్ణించబడ్డాయి.

61-90 అధ్యాయాలు : వీటిలో ప్రధానంగా జ్ఞానులప్రభావం, మోక్షదర్శన నిరూపణం, విష్ణు ఆరాధనా విధానం, శరీరధర్మం, దీక్షావిధి, మంత్రదీక్ష, వివిధ దేవతల మంత్రవిధి, దేవపూజావిధి గణేశమంత్ర విధానం,

శ్రీమహావిష్ణుమంత్ర విధానం, నృసింహోపాసనామంత్ర గాయత్రీ విశేషాలు, హయగ్రీవోపాసన, రామాద్యుపాసనావిషయాలు, హనుమన్మంత్ర కథనం, దీపవిధి, కార్తవీర్య మహాత్మ్యం మంత్రదీపకథనం, కార్తవీర్య కవచం, హనుమత్కవచం, హనుమచ్చరిత్ర, కృష్ణ మంత్ర విశేషాలు, కృష్ణ మంత్రభేదాలు, రాధాకృష్ణ సహస్రనామ కథనం, పంచప్రకృతి దేవతల మంత్రాలు, దేవీమంత్రనిరూపణం, యక్షిణీమంత్ర భేదాలు, యక్షిణీ మంత్ర సాధన, దుర్గామంత్ర చతుష్టయం, రాధామంత్రాలు, శ్రీలలితా స్తోత్రకవచం, సహస్రనామ స్తోత్రకథనం, నిత్యపటల కథనం లాంటి విశేషాలు సవివరంగా వర్ణించబడ్డాయి.

91-125 అధ్యాయాలు : వీటిలో బ్రహ్మపురాణ ఇతిహాసకథనం, పద్మపురాణం అనుక్రమణిక, విష్ణు, వాయు, శ్రీభాగవత, నారదీయ, మార్కండేయ, అగ్ని, భవిష్య, బ్రహ్మవైవర్త, లింగ, వరాహ, స్కంద, వామన, కూర్మ, మత్స్య, గరుడ, బ్రహ్మాండ అనే అష్టాదశపురాణాల అనుక్రమణికా వర్ణనం, ద్వాదశమాసవ్రత నిరూపణం - ప్రతిపత్, ద్వితీయా, తృతీయా, చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ, అష్టమీ, నవమీ, దశమీ, ఏకాదశీ, ద్వాదశీ, త్రయోదశీ, చతుర్దశీ, పౌర్ణమాసీ వ్రతనిరూపణం, పురాణ మహిమ అనేవి వర్ణించబడ్డాయి.

ఉత్తరభాగం 1-50 అధ్యాయాలు : వీటిలో ద్వాదశీ మాహాత్మ్యం, యమధర్మరాజు బ్రహ్మలోకానికి వెళ్ళటం, యముడి వాక్యాలు, యముడి విలాపం, మందర పర్వత వర్ణనం, రుక్మాంగదుడి వృత్తాంతం, మోహినీ దర్శనం, మోహినీ సమ్మోహనం, పితాపుత్ర సంవాదం, మాతృసన్మానమ్, ధర్మాంగద దిగ్విజయం, శిక్షా నిరూపణం, మోహినీ ప్రశ్నకాష్ఠీలోపాఖ్యానం, కాశీవర్ణనం, మాఘమాహాత్మ్యం, భగవద్దర్శనమ్, శాపప్రాప్తి, గంగామాహాత్మ్యం, స్థల విశేష స్నానఫలకథనం, దానవిధి, పూజాకథనం, గయామాహాత్మ్యం, పిండదాన మాహాత్మ్యం, కాశీమాహాత్మ్యం వంటి విశేషాలు చెప్పబడ్డాయి.

51-82 అధ్యాయాలు : వీటిలో పురుషోత్తమ క్షేత్ర మాహాత్మ్యం అభిషేకవిధి, పురుషోత్తమ క్షేత్రయాత్రా ఫలం, ప్రయాగ తీర్థవిధి, కురుక్షేత్ర మాహాత్మ్యం, తీర్థయాత్రా వర్ణనం, హరిద్వార మాహాత్మ్యం, బదరికాశ్రమ

మాహాత్మ్యం, కామాక్షా మాహాత్మ్యం, ప్రభాసతీర్థ మాహాత్మ్యం, పుష్కరతీర్థ మాహాత్మ్యం, గౌతమాశ్రమ మహాత్మ్యం, వేదపాదస్తవం, గోకర్ణక్షేత్ర మహాత్మ్యం లక్షిణాచల మహాత్మ్యం, సేతు (రామేశ్వరం) మాహాత్మ్యం, నర్మదా తీర్థమాహాత్మ్యం, అవంతీ క్షేత్ర మహాత్మ్యం, మధురాతీర్థ మహాత్మ్యం, బృందావనమహాత్మ్యం, వసుచరిత్రా నిరూపణం, పురాణ శ్రవణాది ఫలం లాంటి మహత్తరమైన విషయాలు సవివరంగా వర్ణించబడ్డాయి.

పురాణ మాహాత్మ్యం

వందే బృందావనాసీన మిందిరానంద మందిరమ్ ।
ఉపేంద్రం సాంద్ర కారుణ్యం పరానందం పరాత్పరమ్ ॥
బ్రహ్మవిష్ణు మహేశాఖ్యాయస్యాంశా లోక సాధకాః ।
తమాది దేవం చిద్రూపం విశుద్ధం పరమం భజే ॥ *(శ్లో॥1-2,అధ్యా-1)*

బృందావన దివ్య ధామంలో ఆసీనుడైవున్నవాడు, శ్రీమహాలక్ష్మి దేవి ఆనందానికి నివాసంగా వున్నవాడు, గొప్ప దయ కలిగినవాడు, పరంకన్నా పరమైనవాడు, అన్నిరకాల ఆనందాలకన్నా గొప్ప ఆనందాన్ని ప్రసాదించే ఆనంద స్వరూపుడు, అయిన ఉపేంద్రుడికి (శ్రీకృష్ణ పరమాత్మకి) నమస్కారం చేస్తున్నాను.

ముల్లోకాల్నీ కాపాడే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఎవరి అంశతో అవతరించారో అలాంటి జ్ఞాన స్వరూపుడు పరిశుద్ధాత్ముడు, పరమపురుషుడు అయిన ఆదిదేవుడికి నమస్కరిస్తున్నాను.

పూర్వం నైమిశారణ్యంలో ఎంతోమంది మునులు మహర్షులు దీర్ఘకాలంగా సత్రయాగాన్ని నిర్వహిస్తున్నారు. ఒకనాడు వ్యాసభగవానుడి శిష్యుడు, పురాణ వేత్త అయిన సూతమహర్షి నైమిశానికి విచ్చేసాడు. ఆయన్ని దర్శించి ఎంతో ఆనందించిన శౌనకాది మహర్షులు సూతుడికి ఘనంగా స్వాగత సత్కారాలు జరిపి ఆయన సుఖంగా ఆసీనుడవగానే ఆయన్నిలా ప్రశ్నించారు.

మహానుభావా! పురాణతత్త్వజ్ఞా! ఈ ప్రపంచమంతా ఎవరివల్ల పుట్టింది? ఈ ప్రపంచానికి ఆధారం ఎవరు? ఇది ఎవరి స్వరూపం? ఈ చరాచర

సృష్టి మొత్తం ఎవరిలో నిలిచి ఉంది? అది ఎవరిలో చివరికి లయమైపోతుంది? ఆది పురుషుడైన శ్రీమహావిష్ణువుని ఎలా ప్రసన్నం చేసుకోవాలి? వర్ణాశ్రమ ధర్మాలు ఎలా ఉంటాయి? అతిథిని ఎలా పూజించాలి? మానవులు మోక్షాన్ని పొందే ఉపాయం ఏది? భక్తి స్వరూపం ఎలా వుంటుంది? దయచేసి మాకీ విశేషాలన్నీ వివరించు అని ప్రార్థించారు. వారి ప్రార్థన విన్న సూతమహర్షి ఎంతో ఆనందించి వారికిలా ప్రబోధించాడు.

మహర్షులారా! పూర్వం సనకమహర్షి నారదుడికి చెప్పిన పురాణాన్నే మీకు చెబుతాను శ్రద్ధగా వినండి. నారదుడు విన్న పురాణం కాబట్టి దీనికి నారదపురాణం అనిపేరు. ఈ నారదపురాణం వేదార్థమంత పవిత్రమైనది. విన్నవారి పాపాలన్నిటినీ నాశనం చేస్తుంది. దుష్టగ్రహాల్ని దుఃస్వప్నాలనీ నశింపచేస్తుంది. ధర్మాని ప్రబోధించి భోగమోక్షాల్ని మానవులకి అందిస్తుంది. ఈ దివ్యపురాణ పఠనం వల్ల మహాపాతకాలు, ఉపపాతకాలు నశిస్తాయి.

మోక్షసాధనమైన ఈ నారదపురాణాన్ని అరిషడ్వర్గాల్ని జయించి, శ్రీహరి మీద భక్తి ప్రపత్తులు కలిగిన సదాచార పరాయణులకి మాత్రమే బోధించాలి. తనని స్మరించేవారి బాధల్ని తొలగించేవాడు, అందరు దేవతలలో కొలువై వుండేవాడు అయిన శ్రీహరి కేవలం భక్తితోనే ఎంతో సంతోషిస్తాడు. శ్రీహరి నామాన్ని శ్రద్ధతోగానీ అశ్రద్ధతోగానీ ఎలా స్మరించినా ఆ మానవుడు పాపవిముక్తుడై మోక్షాన్ని పొందుతాడు.

శ్రీమన్నారాయణుడే బ్రహ్మ, విష్ణువు, శివుడు అనే పేర్లతో అవతరించి, ఈ ప్రపంచాన్ని సృష్టిస్తూ, పాలిస్తూ చివరికి దాన్ని లయం చేస్తున్నాడు. అలాంటి ఆది దేవుణ్ణి మనసులో నిలుపుకున్న వారు ముక్తి పొందుతారు. నామరహితుడు, జాతిలేనివాడు, పరంకన్నా పరమైనవాడు, వేదవేద్యుడు అయిన నారాయణుడు అన్ని పురాణాల చేతా స్తుతించబడుతున్నాడు.

అన్ని పురుషార్థాలకీ కారకుడైన ఆ శ్రీహరిని స్మరించినవాడు మాత్రమే సంసార సాగరాన్ని దాటగలడు.

పరమ పవిత్రమైన ఈ నారద పురాణాన్ని దేవాలయాలలో లేదా పుణ్య ప్రదేశాలలో, పుణ్య తీర్థాలలో, దైవ, బ్రాహ్మణ సన్నిధిలో చెప్పాలి. సత్కథని చెప్పేవారు, వినేవారు ఇద్దరూ సావధాన చిత్తంతో ఉండాలి. ఇది సనాతన ధర్మం. ఏకాగ్రమైన మనస్సుతో హరికథామృతాన్ని స్వీకరించాలి. వ్యాకులమైన మనస్సుతో వుండేవాడు హరికథలోని మాధుర్యాన్ని రసాన్ని ఎలా ఆస్వాదించగలడు? ఎన్నో పాపాలు చేసినవాడైనా సరే ఏదోవిధంగా శ్రీహరినామ స్మరణ చేస్తే ఆయన ప్రసన్నుడవుతాడు. ఓ ధర్మాత్ములారా! హరిభక్తి కలిగినవారికి ధర్మార్థకామమోక్షాలు తప్పక సిద్ధిస్తాయని తెలుసుకోండి".

నారదమహర్షి చేసిన విష్ణుస్తుతి

సనకుడు, సనందుడు, సనత్కుమారుడు, సనాతనుడు అనే నలుగురూ సనక సనందనాదులుగా ప్రసిద్ధి చెందిన మహర్షులు. వీరు నలుగురూ బ్రహ్మ మానసపుత్రులు. అంతేకాదు పరమవిష్ణు భక్తులు. మహాత్ములు, బ్రహ్మ ధ్యానంచేసే వారు, కోటిసూర్యుల కాంతితో ప్రకాశించే ఆ సనకాది మహర్షులు ఒకనాడు మేరుపర్వతం మీదకి బయలుదేరారు. దారిలో వారికి శ్రీహరిపాదాల నుంచి పుట్టిన గంగాదేవి కనిపించింది. ఆ నదిని చూడగానే దానిలో స్నానం చేయాలని వారికనిపించింది. వెంటనే నదిలో దిగటానికి ఉద్యుక్తులయ్యారు. అదే సమయంలో దేవర్షి నారదుడు అక్కడికి వచ్చాడు.

తన సోదరులైన సనకాది మహర్షులకి భక్తితో నమస్కరించి, ఎంతో భక్తితో నారాయణ నామ సంకీర్తన చేయసాగాడు.

నారాయణాచ్యుతానంత వాసుదేవ జనార్దన ।
యజ్ఞేశ యజ్ఞపురుష కృష్ణో విష్ణో నమోస్తుతే ॥
పద్మాక్ష కమలాకాంత గంగాజనక కేశవ ।
క్షీరోదశాయిన్ దేవేశ దామోదర నమోఽస్తుతే ॥
శ్రీరామ విష్ణో నరసింహ వామన ప్రద్యుమ్న సంకర్షణ వాసుదేవ ।
అజానిరుద్ధా మలరున్మురారే త్వంపాహినః సర్వభయాదజస్రమ్ ॥

(శ్లో॥9-11,అధ్యా-2)

ఓ నారాయణా! అనిరుద్ధా! మురారీ! నీవు మమ్మల్ని అన్ని రకాల భయాల నుంచీ రక్షించు” అని శ్రీహరిని ప్రార్థించిన నారదుడు తన అగ్రజులతో కలిసి తాను కూడా పవిత్ర గంగానదిలో స్నానం చేసాడు.

అలా వారంతా గంగాస్నానం చేసిన తరువాత దేవ ఋషి, పితృతర్పణాలు సమర్పించి ఒడ్డుకి వచ్చారు. సంధ్యావిధిని ముగించుకుని, నారాయణుడి గుణ గణాల్ని స్మరిస్తూ పరస్పరం సంభాషించుకోసాగారు. అలా వారంతా హరికథా చర్చలతో తన్మయులై ఉండగా నారదుడు వారితో “ ఓ బ్రహ్మవేత్తలారా! మీరంతా సనాతనులు, పరమభాగవతోత్తములు. ఆదిపురుషుడు సృష్టిస్థితి లయకారకుడు ఆ శ్రీమన్నారాయణుడే. ఆయన నిజతత్త్వాన్ని గురించి నాకు బోధించండి. అలాగే మానవులు చేసే కాయిక, వాచిక, మానసిక, కర్మలు ఏవిధంగా ఫలవంతమవుతాయో దయచేసి తెలియచేయండి” అని వినయంగా ప్రార్థించి దేవాది దేవుడైన శ్రీమహావిష్ణువుని ఇలా ఘనంగా స్తుతించాడు.

పురుషోత్తమ స్తుతి

నమః పరాయ దేవాయ పరస్మాత్పరమాయ చ
పరావరనివాసాయ సగుణాయాగుణాయ చ ॥ 1

అమాయాయాత్మ సంజ్ఞాయ మాయినే విశ్వరూపిణే
యోగీశ్వరాయ యోగాయ యోగగమ్యాయ విష్ణవే ॥ 2

జ్ఞానాయ జ్ఞానగమ్యాయ సర్వజ్ఞానైకహేతవే
జ్ఞానేశ్వరాయ జ్ఞేయాయ జ్ఞాత్రే విజ్ఞానసంపదే ॥ 3

ధ్యానాయ ధ్యానగమ్యాయ ధ్యాతృపాపహరాయ చ
ధ్యానేశ్వరాయ సుధియే ధ్యేయాధ్యాతృస్వరూపిణే ॥ 4

ఆదిత్యచంద్రాగ్ని విధాతృదేవాః సిద్ధాశ్చ యక్షాసురనాగసంఘాః
యచ్ఛక్తి యుక్తాస్తమజం పురాణం సత్యం స్తుతీశం సతతం నతోఽస్మి ॥ 5

యో బ్రహ్మరూపీ జగతాం విధాతా స ఏవ పాతా ద్విజ విష్ణురూపీ,
కల్పాన్తరుద్రాఖ్యతమస్సదేవశ్శేతేం ఽఙ్ఘ్రిపానస్తమజం భజామి ॥ 6

యన్నామసంకీర్తనతో గజేన్ద్రో గ్రాహోగ్రబంధాన్ముముచే స దేవః
విరాజమానస్స్వపదే పరాఖ్యే తం విష్ణుమాద్యం శరణం ప్రపద్యే ॥ 7
శివస్వరూపీ శివభక్తిభాజాం యో విష్ణురూపీ హరిభావితానామ్,
సంకల్పపూర్వాత్మకదేహ హేతుస్తమేవ నిత్యం శరణం ప్రపద్యే ॥ 8
యః కేశిహన్తా నరకాన్తకశ్చ బాలో భుజాగ్రేణ దధార గోత్రమ్;
దేవం చ భూభారవినోదశీలం తం వాసుదేవం సతతం నతోఽస్మి ॥ 9
లేభేఽవతీర్యోగ్రనృసింహరూపీ యో దైత్యవక్షః కఠినం శిలావత్
విదార్య సంరక్షితావాన్స్వభక్తం ప్రహ్లాదమీశం తమజం నమామి ॥ 10
వ్యోమాదభిర్భూషితమాత్మ సంజ్ఞం నిరంజనం నిత్యమమేయతత్త్వమ్
జగద్విధాతారమకర్మకం చ పరం పురాణం పురుషం నతోఽస్మి ॥ 11
బ్రహ్మేన్ద్రరుద్రానిలవాయు మర్త్య గంధర్వ యక్షాసుర దేవసం ఘైః,
స్వమూర్తి భేదైస్థ్సిత ఏక ఈశస్తమాదిమాత్మానమహం భజామి ॥ 12
యతో భిన్నమిదం సర్వం సముద్భూతం స్థితం చ వై,
యస్మిన్నేష్యతి పశ్చాచ్చ తమస్మి శరణం గతః ॥ 13
యః స్థితో విశ్వరూపేణ సంగీ వాత్ర ప్రతీయతే
అసంగీ పరిపూర్ణశ్చ తమస్మి శరణం గతః ॥ 14
హృదిస్థితోఽపి యో దేవో మాయయా మోహితాత్మనామ్
స జ్ఞాయతే పరిశ్శుద్ధస్తమస్మి శరణం గతః ॥ 15
సర్వసంగనివృత్తానాం ధ్యానయోగరతాత్మనామ్
సర్వత్ర భాతి జ్ఞానాత్మా తమస్మి శరణం గతః ॥ 16
దధార మందరం పృష్టే క్షీరోదే ఽమృతమంథనే
దేవతానాం హితార్థాయ తం కూర్మం శరణం గతః ॥ 17
దంష్ట్రాంకురేణ యోఽనన్తస్సముద్ధృత్యార్ణవాద్ధరామ్
తస్థావిదం జగత్ కృత్స్నం వారాహం తం నతోఽస్మ్యహమ్ ॥ 18
ప్రహ్లాదం గోపయన్దైత్యం శిలాతికఠినోరసమ్;
విదార్య హతవాన్యో తం నృసింహం నతోస్మ్యహమ్ ॥ 19

లబ్ధ్వా వైరోచనేర్భూమిం ద్వాభ్యాం పద్భ్యామతీత్య యః,
ఆబ్రహ్మభవనం ప్రాదాత్సురేభ్యస్తం నతోఽజితమ్ ॥ 20
హైహయస్యాపరాధేన హ్యేకవింశతిసంఖ్యయా,
క్షత్రియాన్వయభేత్తా యో జామదగ్న్యం నతోస్మి తమ్ ॥ 21
ఆవిర్భూతశ్చతుర్ధా యః కపిభిః పరివారితః
హతవాన్రాక్షసానీకం రామచంద్రం నతో ఽస్మ్యహమ్ ॥ 22
మూర్తిద్వయం సమాశ్రిత్య భూభారమపహృత్య చ,
సంజహార కులం స్వం యస్తం శ్రీకృష్ణమహం భజే ॥ 23
భూమ్యాదిలోకత్రితయం సంహృత్యాత్మానమాత్మని,
పశ్యన్తి నిర్మలం శుద్ధం తమీశానం భజామ్యహమ్ ॥ 24
యుగాన్తే పాపినోఽశుద్ధాన్ భిత్త్వా తీక్ష్ణాసిధారయా,
స్థాపయామాస యో ధర్మం కృతాదౌ తం నమామ్యహమ్ ॥ 25
ఏవమాదీన్యనేకాని యస్య రూపాణ్యస్య మహాత్మనః,
న శక్యంతే చ సంఖ్యాతుం కోట్యబ్దైర పి తం భజే ॥ 26
మహిమానం తు యన్నామ్నః పరం గంతుం మునీశ్వరాః
దేవాసురాశ్చ మనవః కథం తం క్షుల్లకో భజే ॥ 27
యన్నామశ్రవణేనాపి మహాపాతకినో నరాః
పవిత్రతాం ప్రపద్యన్తే తం కథం స్తౌమి చాల్పధీః ॥ 28
యథాకథం చిద్యన్నామ్ని కీర్తితే నా శ్రుతేఽపి, వా,
పాపినస్తు విశుద్ధాస్స్యుః శుద్ధా మోక్షమవాప్నుయుః ॥ 29
ఆత్మన్యాత్మా నమాధాయ యోగినో గత కల్మషాః,
పశ్యన్తి యం జ్ఞానరూపం తమస్మి శరణం గతః ॥ 30
సాంఖ్యాః పర్వేషు పశ్యన్తి పరిపూర్ణాత్మకం హరిమ్,
తమాదిదేవమజరం జ్ఞానరూపం భజామ్యహమ్ ॥ 31
సర్వసత్త్వమయం శాన్తం సర్వద్రష్టారమీశ్వరమ్,
సహస్రశీర్షకం దేవం వన్దే భావాత్మకం హరిమ్ ॥ 32

యద్భూతం యచ్చ వై భావ్యం స్థావరం జంగమం జగత్,
దశాంగులం యోఽత్యతిష్ఠత్తమీశమజరం భజే ॥ 33
అణోరణీయాంసమజం మహతశ్చ మహత్తరమ్,
గుహ్యాద్గుహ్యతమం దేవం ప్రణమామి పునః పునః ॥ 34
ధ్యాతః స్మృతః పూజితో వా శ్రుతః ప్రణమితోఽపి వా,
స్వపదం యో దదాతీశస్తం వన్దే పురుషోత్తమమ్ ॥ 35
ఇతి స్తువన్తం పరమం పరేశం హర్షామ్బుసంరుద్ధవిలోచనాస్తే,
మునీశ్వరా నారదసంయుతాస్తు సనన్దనాద్యాఃప్రముదం ప్రజగ్ముః ॥ 36
య ఇదం ప్రాతరుత్థాయ పఠేద్వై పౌరుషం స్తవమ్,
సర్వపాప విశుద్ధాత్మా విష్ణులోకం స గచ్ఛతి ॥

(శ్లో॥21-57,అధ్యా-2,పూ.భా)

ఈవిధంగా నారదమహర్షి చేసిన శ్రీమహావిష్ణువు స్తుతిని విని సనకాది మహర్షులందరూ ఎంతో ఆనందాన్ని పొందారు. పరమపవిత్రమైన ఈ పురుషోత్తమ స్తుతిని ఉదయాన్నే శ్రద్ధగా పఠించేవారికి, అన్ని పాపాలూ నశించి విష్ణులోకాన్ని చేరుకుంటారు.

మార్కండేయ చరిత్ర

పూర్వం మహాతపస్వి అయిన మృకండువు అనే మహర్షి ఉండేవాడు. ఆయన సత్యసంధుడు, జితేంద్రియుడు, గొప్ప సహనం కలిగినవాడు. సకల జీవుల్నీ ప్రేమిస్తూ విషయభోగాల మీద ఎలాంటి ఆసక్తీ లేకుండా సంచరించేవాడు. అలాంటి మహితాత్ముడైన మృకండుమహర్షి శాలగ్రామం అనే దివ్య తీర్థంలో పదివేల సంవత్సరాలు కఠోర దీక్షతో తపస్సు చేయసాగాడు. సగుణ పరబ్రహ్మాన్ని గురించి నిరాహారుడై ఆ ముని చేసే తపస్సుచూసి ఇంద్రాదిదేవతలు శంకించి శ్రీమన్నారాయణుణ్ణి శరణువేడారు. దివ్య నామాలతో శ్రీహరిని ఇలా ఘనంగా స్తుతించారు.

నారాయణాక్షరానన్త! శరణాగత పాలక!
మృకండు తపసా త్రస్తాన్పాహి నశ్శరణాగతాన్ ॥ 1
జయ దేవాధిదేవేశ జయ శంఖగదాధర!
జయో లోకస్వరూపాయ జయో బ్రహ్మాండహేతవే ॥ 2
నమస్తే దేవదేవేశ! నమస్తే లోకపావన!
నమస్తే లోకనాథాయ నమస్తే లోకసాక్షిణే ॥ 3
నమస్తే ధ్యానగమ్యాయ నమస్తే ధ్యానహేతవే
నమస్తే ధ్యానరూపాయ నమస్తే ధ్యానసాక్షిణే ॥ 4
కేశిహన్త్రే నమస్తుభ్యం మధుహన్త్రే పరాత్మనే
నమో భూమ్యాదిరూపాయ నమశ్చైతన్యరూపిణే ॥ 5
నమో జ్యేష్ఠాయ శుద్ధాయ నిర్గుణాయ గుణాత్మనే
ఆరూపాయ స్వరూపాయ బహురూపాయ తే నమః॥ 6
నమో బ్రహ్మణ్య దేవాయ గోబ్రాహ్మణహితాయ చ
జగద్ధితాయ కృష్ణాయ గోవిందాయ నమో నమః ॥ 7
నమో హిరణ్యగర్భాయ నమో బ్రహ్మాదిరూపిణే
నమస్సూర్యాదిరూపాయ హవ్యకవ్యభుజే నమః ॥ 8
నమో నిత్యాయ వన్ద్యాయ సదానన్దైకరూపిణే
నమస్స్మృతార్తినాశాయ భూయో భూయో నమో నమః॥ 9

(శ్లో॥55-63,అధ్యా-4,పూ.భా)

ఈ విధంగా దేవతలు చేసిన స్తోత్రం విని ఎంతో సంతోషించిన శ్రీహరి శంఖచక్రాలని ధరించి వారికి ప్రత్యక్షమయ్యాడు. ఆయన్ని చూసి అందరూ ఒక్కసారిగా సాష్టాంగ దండప్రణామం చేసారు. ఆయనతో “స్వామీ! మృకండు మహర్షి ఘోరమైన తపస్సు చేస్తున్నాడు. ఎందుకోసమో మాకు తెలియటం లేదు. మాకు భయంగా ఉంది. అందుకే నిన్ను శరణువేడుతున్నాం” అన్నారు.

దేవతల అనుమానం విన్న శ్రీహరి చిరునవ్వుతో “దేవతలారా! మీరేమీ శంకలు పెట్టుకోకండి. మృకండు మహర్షి గొప్ప సజ్జనుడు. ఆయనవల్ల, ఆయన

చేసే తపస్సు వల్ల మీకు ఎలాంటి ప్రమాదం జరగదు. మీరాయన్ని ఏమాత్రం అనుమానించకండి. ఎప్పుడూ లోకానికి మంచి చేస్తూ, ఎలాంటి మాత్సర్యం లేని మానవుణ్ణి నిశ్శంకుడు అంటారు. సశంకుడైన వాడు ఎప్పుడూ దుఃఖాన్ని పొందుతాడు. కనుక మీరు ఎలాంటి శంకా లేకుండా మీమీ లోకాలకి వెళ్ళండి" అని ప్రబోధించాడు. శ్రీహరి ధైర్య వచనాలు విని దేవతలంతా సంతోషంగా తిరిగి తమ తమ లోకాలకి తరలిపోయారు.

మృకండు మహర్షి తన తపస్సుని అలాగే శాలగ్రామ క్షేత్రంలో కొనసాగిస్తున్నాడు. ఒకనాడు శ్రీహరి ఆయనకి ప్రత్యక్షమయ్యాడు. పీతాంబరధారి అయిన శ్రీహరిని చూసి ఆనందబాష్పాలు నిండిన కళ్ళతో మృకండుడు ఆయన పాదాల మీద పడిపోయాడు. ఎంతో మధురంగా శ్రీహరి దివ్యరూపాన్ని, ఆయన గుణగణాల్ని ఇలా కీర్తించాడు.

నమః పరేశాయ పరాత్మరూపిణే పరాత్పరస్మాత్ పరతః పరాయ,
అపారపారాయ పరానుకర్త్రే నమః పరపారణాయ ॥ 1

యో నామజాత్యాదివికల్పహీనః శబ్దాదిదోషవ్యతిరేకరూపః
బహుస్వరూపోఽపి నిరంజనో యస్తమీశమీడ్యం పరమం భజామి ॥ 2

వేదాన్తవేద్యం పురుషం పురాణం హిరణ్యగర్భాదిజగత్స్వరూపమ్
అనూపమం భక్తజనానుకంపినం భజామి సర్వేశ్వరమాదిమీఢ్యమ్ ॥ 3

పశ్యన్తి యం వీతసమస్తదోషా ధ్యానైకనిష్ఠా విగతస్పృహాశ్చ
నివృత్తమోహాః పరమం పవిత్రం నతోఽస్మి సంసారనివర్తకం తమ్ ॥ 4

స్మృతార్తినాశనం విష్ణుం శరణాగతపాలకమ్,
జగత్సేవ్యం జగద్ధామ పరేశం కరుణాకరమ్ ॥ 5

ఏవం స్తుతస్స భగవాన్విష్ణుస్తేన మహర్షిణా,
అవాప పరమాం తుష్టిం శంఖచక్రగదాధరః ॥ 6

అథాలింగ్య మునిం దేవశ్చతుర్భిర్దీర్ఘబాహుభిః,
ఉవాచ పరమప్రీత్యా వరం వరయ సువ్రత ॥ 7

ప్రీతో௨స్మి తపసా తేన స్తోత్రేణ చ తవానఘ
మనసా యదభిప్రేతం వరం వరయ సువ్రత ॥ 8
దేవ దేవ జగన్నాథ కృతార్థో௨స్మి సంశయః
త్వద్దర్శనమపుణ్యానాం దుర్లభం చ యతః స్మృతమ్ ॥ 9
బ్రహ్మాద్యా యం న పశ్యన్తి యోగినః సంశ్రితవ్రతాః
ధర్మిష్ఠా దీక్షితాశ్చాపి వీతరాగా విమత్సరాః ॥ 10
తం పశ్యామి పరంధామ కిమతో ௨న్యం వరం
వృణే ఏతేనైవ కృతార్థో ௨స్మి జనార్ధన జగద్గురో ॥ 11
యన్నామస్మృతిమాత్రేణ మహాపాతకినో௨పి యే,
తత్పదం పరమం యాన్తి తే దృష్ట్వా కిముతాచ్యుత ॥ 12

(శ్లో॥85-94,అధ్యా-4,పూ.భా)

నమః పరేశాయ....

శంఖచక్ర గదాధరుడైన శ్రీహరి మృకండు మహర్షి చేసిన స్తుతికి ఎంతో ఆనందించి, ప్రేమగా ఆయన్ని కౌగిలించుకున్నాడు. ఆయనతో "మహర్షీ! నీ తపస్సుకి, నీ స్తుతికి నేనెంతో ఆనందించాను. వరం కోరుకో" అని అడిగాడు.

మృకండుడు స్వామికి నమస్కరించి "దేవదేవా! పరంధామా! పరమయోగులకి కూడా దుర్లభమైన నీ దివ్య దర్శనాన్ని నాకు ప్రసాదించావు. నా జన్మ చరితార్థమైంది. పరంధాముడవైన నిన్ను చూడటం కన్నా గొప్పవరం ఇంకేముంటుంది" అని వినయంగా అన్నాడు. మృకుండుడి వినయం భక్తి ప్రపత్తులు శ్రీహరికి మరింత ఆనందాన్ని కలిగించాయి. నిర్వ్యాజమైన అతడి తపస్సుకి మెచ్చిన ఆయన "మృకండా! నీవే వరాన్ని కోరనప్పటికీ నిన్ను అనుగ్రహించాలనుకుంటున్నాను. త్వరలో నేను నీకు పుత్రుడిగా జన్మిస్తాను. నేను ఏ కులంలో జన్మిస్తానో ఆ కులం వారంతా తరిస్తారు." అని చెప్పి అదృశ్యమయ్యాడు శ్రీహరి.

మార్కండేయుడి జననం : శ్రీహరి ఇచ్చిన వరంతో ఎంతో ఆనందించిన మృకండుడు తన తపస్సుని చాలించి ఇంటికి వచ్చాడు. ఒక శుభముహూర్తంలో

ఉత్తమమైన కన్యని వివాహం చేసుకుని గృహస్థాశ్రమంలోకి ప్రవేశించాడు. మృకండుడి భార్య మహాపతివ్రత. భర్త మనసెరిగిన ఇల్లాలు. త్రికరణశుద్ధిగా ఆయన్ని సేవిస్తోంది. కొన్నాళ్ళు గడిచాక మృకండుడి భార్య గర్భాన్ని ధరించింది. పదినెలలు నిండాక పండంటి పుత్రుణ్ణి ప్రసవించింది. సకల శుభలక్షణాలతో వెలుగొందుతున్న ఆ బాలుడికి మృకండు మహర్షి యథావిధిగా జాతకర్మ జరిపించాడు.

క్రమంగా మృకండుడి పుత్రుడైన మార్కండేయుడు పెరిగి పెద్దై వేదాధ్యయనం, శాస్త్రాధ్యయనం పూర్తి చేసాడు. తండ్రిలాగానే తాను కూడా శ్రీహరిని ధ్యానిస్తూ అన్ని ప్రాణులమీదా దయని చూపిస్తూ ధర్మబద్ధంగా జీవించసాగాడు. ఇంద్రియనిగ్రహం కలిగిన మార్కండేయమహర్షి నారాయణ ప్రీతికోసం గొప్ప తపస్సుచేసాడు. మార్కండేయుడి తపస్సుకి మెచ్చిన శ్రీహరి ప్రత్యక్షమై పురాణ సంహితని రచించే వరాన్ని ప్రసాదించాడు. అంతేకాదు ఆయనకి చిరంజీవిగా ఉండే వరాన్నికూడా అనుగ్రహించాడు. దేవదేవుడైన శ్రీహరి మార్కండేయుడికి తన ప్రభావాన్ని చూపాలనుకుని ప్రళయకాలంలో అందర్నీ నశింపచేసినా ఒక్క మార్కండేయుణ్ణి మాత్రం నశింపచేయకుండా ఉంచాడు.

దైవకాలమానం : దేవతల కాలమానం ప్రకారం 12000 సంవత్సరాలు ఒక దైవతయుగం. రెండు వేల దేవయుగాలు ఒక బ్రహ్మయుగం. అలాంటివే రెండు మానవ కల్పాలు 71 దివ్య యుగాలు ఒక మన్వంతరం. పద్నాలుగు మన్వంతరాలు బ్రహ్మకి ఒక పగలు. అదేవిధంగా మరో పద్నాలుగు మన్వంతరాలు గడిస్తే ఆయనకి ఒకరాత్రి. ఈ విధంగా 28 మన్వంతరాలు గడిచాక ప్రళయం సంభవించి ముల్లోకాలూ నశిస్తాయి.

మానవకాలమానం : నాలుగువేల యుగాలు బ్రహ్మదేవుడికి ఒకరోజు. రెండు పరార్థాల కాలం విష్ణువుకి ఒక పగలు. అంతే కాలం ఆయనకి ఒకరాత్రి.

మృకండుడి పుత్రుడైన మార్కండేయుడు శ్రీవిష్ణువు అనుగ్రహంతో, భయంకరమైన ఆ జల ప్రళయంలో ఎండుటాకులా ఇంతకాలం వున్నాడు.

అలా కాలం గడిచాక యోగనిద్రనుంచి మేల్కొన్న శ్రీహరి చుట్టూ వున్న జలాన్ని ఉపసంహరించి, తిరిగి సృష్టిచేయటం ప్రారంభించాడు. ఆ దివ్య దృశ్యాన్ని చూసిన మార్కండేయ మహర్షి ఎంతో ఆశ్చర్యపోయి శ్రీహరిని చేరి పరమభక్తితో ఆయన్నిలా స్తుతించాడు.

మార్కండేయ మహర్షి చేసిన శ్రీహరి స్తుతి

సహస్రశిరసం దేవం నారాయణమనామయమ్
వాసుదేవమనాధారం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 1
పురాణం పరుషం సిద్ధం సర్వజ్ఞానైకభాజనమ్,
పరాత్పరతరం రూపం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 2
పరం జ్యోతిః పరంధామ పవిత్రం పరమం పదమ్,
సర్వైకరూపం పరమం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 3
అమేయమజరం నిత్యం సదానన్దైకవిగ్రహమ్
అప్రతర్క్యమనిర్దేశ్యం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 4
అక్షరం పరమం నిత్యం విశ్వాక్షం విశ్వసంభవమ్
సర్వతత్త్వ మయం శాన్తం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 5
తం సదానన్ద చిన్మాత్రం పరాణాం పరమం పదమ్
సర్వం సనాతనం శ్రేష్ఠం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 6
సగుణం నిర్గుణం శాన్తం మాయాతీతం సుమాయినమ్
అరూపం బహురూపం తం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 7
యత్ర తద్భగవాన్విశ్వం సృజత్యవతి హన్తి చ
తమాదిదేవమీశానాం ప్రణతోఽస్మి జనార్దనమ్ ॥ 8
పరేశ పరమానన్ద శరణాగతవత్సల !
త్రాహి మాం కరుణాసింధో! నమోఽమనోతీతఽస్తుతే ॥ 9

(శ్లో॥36-44,అధ్యా-5,పూ.భా)

ఓ పరమానందస్వరూపా! శరణాగతవత్సలా! నన్ను కాపాడు. నీకు నమస్కరిస్తున్నాను అని ఎంతో భక్తి ప్రపత్తులతో తనని స్తుతిస్తున్న మార్కండేయుడితో శ్రీహరి.

"బ్రాహ్మణోత్తమా! ఈ లోకంలో భగవంతుడి మీద మనసుని నిలిపిన వారే పరమభాగవతోత్తములు. అలాంటి వారిని నేనెప్పుడూ కాపాడుతూ వుంటాను. నేను నీ నిజస్వరూపాన్ని మరుగుపరిచి భగవద్భక్తుల రూపంలో ఈ లోకాల్ని కాపాడుతూ వుంటాను" అన్నాడు. అప్పుడు మార్కండేయుడు శ్రీహరితో "స్వామీ! భగవద్భక్తులు ఎలా ఉంటారు? ఏ పనులు చేస్తే సామాన్యులు భాగవతులవుతారు? దయచేసి చెప్పండి" అని ప్రార్థించాడు.

భాగవతులు : ఓ మార్కండేయా! నిజం చెప్పాలంటే పరమ భాగవతోత్తముల ప్రభావం గురించి వందకోట్ల సంవత్సరాలలో కూడా చెప్పలేము. అన్ని ప్రాణుల హితాన్ని కోరుకునేవారు, అసూయలేనివారు, ఇంద్రియ నిగ్రహం కలిగినవారు, ఇతరుల్ని బాధపెట్టని వారు, దురాశ లేనివారు, పరమశాంత స్వభావులు, ఇతరుల నుంచి దేన్నీ గ్రహించని వారు భాగవతులు అని పిలువబడతారు.

భాగవతోత్తములు : సత్కథల్ని శ్రద్ధగా వినేవారు, శ్రీహరి పాదాలమీద భక్తి ప్రపత్తులు కలిగినవారు, తల్లి తండ్రుల్ని గంగా పరమేశ్వర భావంతో ఆరాధించే వారు, నిత్యం భగవంతుణ్ణి అర్చించేవారు, యతుల్ని సన్యాసుల్ని సేవించటంలో ఆసక్తి కలిగినవారు, పరుల్ని నిందించని వారు, అందరికీ హితాన్ని బోధించేవారు, తనలాగానే అన్ని ప్రాణుల్నీ చూసేవారు, శత్రువుల్ని, మిత్రుల్ని సమానంగా ప్రేమించేవారు, ధర్మశాస్త్రాలని బోధించేవారు, సత్యాన్నే పలికేవారు, భాగవతోత్తములు.

పురాణాల్ని వ్యాఖ్యానించేవారు, పురాణాల్ని బోధించేవారు, వాటిని వినేవారు, గోబ్రాహ్మణుల్ని సేవించేవారు, తీర్థయాత్రలు చేసేవారు, హరినామ సంకీర్తన చేసేవారు, ఉద్యానవనాలు, తటాకాలు నిర్మించేవారు, దేవాలయ నిర్మాణం చేసేవారు, గాయత్రీ మంత్రజపాన్ని చేసేవారు, తులసీ వనానికి నమస్కరించేవారు, తులసీ దళాల్ని చెవిలో ఉంచుకునే వారు, అతిథుల్ని పూజించేవారు, వేదార్థాన్ని చెప్పేవారు కూడా భాగవతోత్తములే.

శివప్రియా శివాసక్తా శివపాదార్చనే రతాః ।
త్రిపుండ్రధారిణో యే చ తేవై భాగవతోత్తమాః ॥

వ్యాహరన్తిచ నామాని హరే శ్శంభోర్మహాత్మనః ।
రుద్రాక్షాలం కృతాయే చ తేవై భాగవతోత్తమాః ॥

శివే చ పరమేశేచ విష్ణౌ చ పరమాత్మని ।
సమబుద్ధ్యా ప్రవర్తన్తే తేవై భాగవతాః స్మృతాః ॥

శివాగ్ని కార్య నిరతాః పంచాక్షర జపే రతాః ।
శివధ్యాన శితాయే తేవై భాగవతోత్తమాః ॥

(శ్లో॥68-71,అధ్యా 5,పూ.భా)

శివుడి మీద ప్రీతి కలిగినవారు, శివుడి మీద తమ మనస్సుని లగ్నం చేసినవారు, నిత్యం శివపాదార్చనలో తరించేవారు, త్రిపుండ్రాలని ధరించేవారు, పరమపురుషులైన శ్రీహరి, శంకరుల నామాలని కీర్తించేవారు. రుద్రాక్షల్ని అలంకరించుకునేవారు, దక్షిణలు సమర్పించి యాగాలు చేసి రుద్రుణ్ణి ఆరాధించేవారు, పరమేశ్వరుడి గురించి అగ్ని కార్యాలు చేసేవారు, పంచాక్షరీ జపాన్ని చేయటంలో ఆసక్తిని చూపించేవారు, నిత్యం శివుణ్ణి ధ్యానించేవారు, మంచినీళ్ళని, అన్నదానాన్ని, గోదానాన్ని చేసేవారు, ఏకాదశి వ్రతాన్ని ఆచరించేవారు పరమభాగవతోత్తములు.

మార్కండేయా! నేను కూడా కొందరు భాగవతోత్తముల గురించే చెప్పగలిగాను. పూర్తిగా వారి గురించి చెప్పటం నాకు కూడా శక్యం కాదు. ఓ విప్రోత్తమా! నీవు కూడా పరమభాగవతోత్తముడివికా! ఇంద్రియనిగ్రహంతో అందరినీ ప్రేమిస్తూ, అందరిమీదా మైత్రీ భావాన్ని పెంపొందించుకుంటూ నిత్యం ధర్మం మీదే నీ మనసు నిలుపు. తిరిగి మళ్ళీ వచ్చే ప్రళయం వరకూ సకల ధర్మాలనీ ఆచరించి నన్నే సదా ధ్యానించి చివరికి నా పరమపదాన్ని చేరుకుంటావు" అని వరమిచ్చి శ్రీహరి అంతర్ధానమయ్యాడు.

ఈవిధంగా మహాతపస్సంపన్నుడైన మార్కండేయ మహర్షి శ్రీహరిని తన తపస్సుద్వారా మెప్పించి, ఆయన ద్వారా భాగవతోత్తముల లక్షణాల్ని

తెలుసుకుని, వాటిని తాను కూడా శ్రద్ధగా ఆచరించాడు. శ్రీహరి చెప్పిన విధంగా పరమ పవిత్రమైన శాలగ్రామ క్షేత్రానికి వెళ్ళి తపస్సుద్వారా శ్రీహరిని ధ్యానిస్తూ తన కర్మలన్నిటినీ క్షీణింపచేసుకుని చివరికి పరమపదానికి చేరుకున్నాడు. కనుక శ్రీహరిని నమ్మి పూజించేవారు మనసులో వున్న కోరికలన్నిటినీ పొందగలరు.

గంగా మాహాత్మ్యం

క్షేత్రాలన్నిటిలోకీ ఉత్తమక్షేత్రం, తీర్థాలన్నిటిలోకీ ఉత్తమ తీర్థం, గంగాయమునా నదుల సంగమస్థలం ప్రయాగ. తెలుపు నలుపు నీళ్ళతో పవిత్రమైన ఈ దివ్యతీర్థాన్ని ముక్కోటి దేవతలు సేవిస్తారు. విష్ణుపాదం నుంచి పుట్టింది గంగ కాగా, సూర్యుడి కుమార్తెగా జన్మించింది యమున. ఈ రెండు నదుల సంగమస్థానంలో చేసిన స్నానం సకల పాపాలనీ హరిస్తుంది. ఈ భూమండలం మీద వ్యాపించిన అన్ని క్షేత్రాలకన్నా ప్రయాగ క్షేత్రం ఎంతో గొప్పది. ఈ దివ్య క్షేత్రంలోనే పూర్వం బ్రహ్మదేవుడు శ్రీమన్నారాయణుడి గురించి యజ్ఞం చేసాడు. అలాగే ఎంతో మంది మునులు, ఋషులు కూడా ఇక్కడ యజ్ఞ యాగాలు నిర్వహించారు.

వంద యోజనాల దూరంలో (800మైళ్ళు) ఉన్నవాడు కూడా గంగా! అని ఒక్కసారి స్మరిస్తే చాలు పాపాల నుంచి విముక్తి పొందుతాడు. విష్ణుపాదాల నుంచి జన్మించి శివుడి తలమీద నిల్చిన గంగానదిని దేవతలు కూడా సేవిస్తారు. గంగలోని ఇసుకని నుదుట ధరించినా ఎంతో పుణ్యం వస్తుంది. ఇక స్నానంచేస్తే వచ్చే ఫలితం గురించి చెప్పాలంటే ఎవరికీ సాధ్యంకాదు. గంగా స్నానం విష్ణుసారూప్య ఫలాన్ని ప్రసాదిస్తుంది. గంగని స్మరించినవాడికి అన్ని తీర్థాలలో స్నానంచేసిన ఫలం లభిస్తుంది. గంగలో స్నానం చేసిన పాపులు కూడా పుణ్యలోకాల్ని పొందుతారు. గంగా స్నానం చేసిన వాడిని చూసినా చాలు పాపాలన్నీ నశిస్తాయి.

తులసీమూల సంభూతాద్విజపాదోద్భవా తథా ।

గంగోద్భవాతు మృల్లోకాన్నయత్య చ్యుత రూపతాం ॥ *(శో॥20,అధ్యా-6)*

తులసిచెట్టు దగ్గరున్న మట్టి, ఉత్తమమైన బ్రాహ్మణుడి పాదాల దగ్గరున్న మట్టి, గంగానదిలో ఉన్న మట్టి మానవులకి శ్రీహరి సారూప్యాన్ని ప్రసాదిస్తుంది.

గంగానది, తులసి, విష్ణుభక్తి, మానవులకి ఎంతో దుర్లభమైనవి. సద్ధర్మాన్ని బోధించేవాడి పాదధూళి, గంగలోని మట్టి, తులసిచెట్టు దగ్గరున్న మట్టి – వీటిని భక్తితో తలమీద ధరించిన వాడు విష్ణులోకానికి చేరుకుంటాడు. గంగా అనే రెండక్షరాలు ఒక్కసారి పలికినా అన్ని పాపాలూ తొలగిపోయి విష్ణులోకం ప్రాప్తిస్తుంది. గంగానదిలో మూడు యోజనాలు ప్రయాణించినవాడు అన్ని పాపాలనీ పోగొట్టుకుని సూర్యలోకానికి చేరుకుంటాడు.

సేయంగంగా మహాపుణ్యా నదీ భక్త్యానిషేవితా ।
మేషతులా మృగార్కేషు పాపయత్యఖిలం జగత్ ॥
గోదావరీ భీమరథీకృష్ణారేవా సరస్వతీ ।
తుంగభద్రాచ కావేరీ కాళిందీ బాహుదాతథా ॥
వేత్రవతీ తామ్రపర్ణీ సరయూశ్చ ద్విజోత్తమ ।
ఏవమాదిషు తీర్థేషు గంగాముఖ్యతమా స్మృతా ॥

(శ్లో॥29-31,అధ్యా-6)

పరమపావనమైన ఈ గంగానదిని మేష–తులా–మకర రాశుల్లో సూర్యుడున్నప్పుడు సేవిస్తే వారి పాపాలన్నీ నశించి పుణ్యలోకాలు లభిస్తాయి. గోదావరీ, భీమరథీ, కృష్ణా, రేవా, సరస్వతీ, తుంగభద్రా, కావేరీ, కాళిందీ, బాహుదా, వేత్రవతీ, తామ్రపర్ణీ, సరయూ లాంటి పుణ్య తీర్థాలకన్నా గొప్పది, ప్రధానమైనది గంగానది.

గంగా–కాశీ : గంగానది ప్రవహించే అన్ని క్షేత్రాలలోకీ ఉత్తమమైనది కాశీక్షేత్రం. ఇది దేవతలందరి చేతా నిత్యం సేవించబడే దివ్య క్షేత్రం. 'కాశీ' అన్న పేరుని నిశ్చలంగా స్మరించేవారు అన్ని పాపాలనుంచీ విముక్తులై

శివలోకాన్ని చేరుకుంటారు. ఎన్ని పాపాలు చేసిన వాడైనా సరే కాశీనామాన్ని జపిస్తే చాలు పాపాలన్నిటినీ నశింపచేసుకుంటాడు. ఇలా 'కాశీ' నామస్మరణవల్ల లభించిన పుణ్యంతో స్వర్గానికి వెళ్ళి అక్కడ సుఖాలనుభవించి, తరువాత మహారాజుగా జన్మించి కాశీనగరానికి చేరి ముక్తిని పొందుతాడు.

మకర సంక్రమణ కాలంలో గంగానదిలో స్నానంచేస్తే శుభఫలితాలు కలుగుతాయి. కేవలం గంగా జలాన్ని తాగినా చాలు ఉత్తమలోకాలు ప్రాప్తిస్తాయి. ఎప్పుడూ గంగని ధరిస్తాడు కనుకనే శంకరుడు లోకాలన్నిటికీ శుభాలు ప్రసాదించగలుగుతున్నాడు. ఆయనే లింగరూపాన్ని ధరించి గంగతో అభిషేకించబడుతున్నాడు.

హరిహర అభేదం

హరిరూపధరంలింగం లింగరూపధరోహరిః ।
ఈషదప్యన్తరం నాస్తి భేదకృచ్ఛానయోః కుధీః ॥ 1
అనాది నిధనే దేవే హరిశంకర సంజ్ఞితే ।
అజ్ఞానసాగరే మగ్నాభేదం కుర్వంతి పాపినః ॥ 2
యోదేవో జగతామీశః కారణానాం చ కారణం ।
యుగాంతే జగదత్యేతద్రుద్రరూపధరో విభుః ॥ 3
రుద్రోవై విష్ణురూపేణ పాలయత్యఖిలం జగత్ ।
బ్రహ్మరూపేణ సృజతి తదత్త్యేవ స్వయం హరః ॥ 4
హరి శంకరయోర్మధ్యే బ్రహ్మణ శ్చాపియో నరః ।
భేదం కరోతిసోఽ భ్యేతి నరకం భృశదారుణమ్ ॥ 5
హరి హరం విధాతారం యః పశ్యత్యేకరూపిణమ్ ।
సయాతి పరమానందం శాస్త్రాణా మేష నిశ్చయః ॥ 6
యోఽ సావనాదిస్సర్వజ్ఞో జగతామాదికృద్విభుః ।
నిత్యం సన్నిహితస్తత్రలింగరూపీజనార్ధనః ॥ 7

(శ్లో॥44-50, అధ్యా-6.పూ.భా)